# ఉలవలు

మన రాష్ట్రంలో ఖరీఫ్‌లో మొదటి పంట తరువాత, వర్షాధారంగా లేదా ఏ పంటలు వేయడానికి అనువుగా లేనప్పుడు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు సాగుచేయవచ్చు. ఖరీఫ్‌లో వేరుశనగ, నువ్వులు, గోగు, మెట్టవరి తరువాత ఏక పంటగాను, రాగి, జొన్న పంటల్లో సహ పంటగాను వేయవచ్చు.

**పంటకాలం :** సెప్టెంబర్ - అక్టోబర్ : నేలలు : చల్కా, ఎర్ర, నల్లరేగడి నేలలు అనుకూలం, మురుగు నీరు నిలువ ఉండే నేలలు పనికి రావు.

**రకాలు**

| రకం | పంటకాలం (రోజుల్లో) | దిగుబడి (క్వి/ఎ) | లక్షణాలు |
|---|---|---|---|
| పి.డి. యం -1 | 105 | 6-6.5 | గింజలు బూడిద తెలుపు రంగులో ఉంటాయి. |
| పి.జడ్. యం-1 | 90-95 | 6-6.5 | గింజలు నలుపురంగులో ఉంటాయి. |
| పి.హెచ్.జి.- 62 | 85 | 6-6.5 | గింజలు నలుపురంగులో ఉంటాయి. |
| పి.హెచ్.జి -9 | 90-100 | 6 | గింజలు బూడిద తెలుపు రంగులో ఉంటాయి. పల్లాకు తెగులును తట్టుకొంటుంది. |

**విత్తనశుద్ధి :** కిలో విత్తనానికి 1గ్రా. కార్బండజమ్ మందు చొ॥ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

**నేలతయారి :** ఖరీఫ్‌లో మొదటి పంట కోసిన తరువాత తగినంత తేమ చూసుకొని, భూమిని నాగలితో ఒకసారి, గోర్రుతో రెండు సార్లు మెత్తగా దున్ని తయారు చేసుకోవాలి.

**విత్తనం, విత్తేదూరం :** గొర్రుతో వరుసలలో విత్తే పద్ధతిలో ఎకరాకు 8-10 కిలోలు, వెదజల్లే పద్ధతిలో 12-15 కిలోల విత్తనం సరిపోతుంది. వరుసల మధ్య 30 సెం.మీ., మొక్కల మధ్య 10 సెం.మీ. దూరం పాటించాలి.

**ఎరువులు :** ఎకరాకు 4 కిలోల నత్రజని, 10 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను ఆఖరి దుక్కిలో విత్తే ముందు వేసుకోవాలి.

**అంతరకృషి :** విత్తిన 25-30 రోజుల మధ్య నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు, గొప్పు చేసి కలుపు నివారణ చేసుకోవాలి.

**సస్యరక్షణ :** కాయతొలుచు పురుగు : పూత మరియు పిందె ఏర్పడే సమయంలో, పంటకు నష్టం కలుగజేస్తుంది. దీని నివారణకు లీటరు నీటికి ఎండోసల్ఫాన్ 2 మిల్లీ లీటర్ల చొప్పున కలిపి పిచికారి చేయాలి.

**బూడిద తెగులు :** వాతావరణంలో అధిక తేమ ఉండి, రాత్రి, పగటి ఉష్ణోగ్రతలలో ఎక్కువ వ్యత్యాసం ఉన్నప్పుడు ఈ తెగులు ఆశిస్తుంది. దీని నివారణకు లీటరు నీటికి 1 గ్రా. కార్బండజిమ్ చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. తెగులు ఉధృతంగా ఉన్న ఎడల 15 రోజుల వ్యవధిలో రెండోసారి కూడ పిచికారి చేసుకోవాలి.

ఉలవల సాగు పై మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన చిరునామా : **'ప్రిన్సిపల్ సైంటిస్ట్ (బ్రీడింగ్), వ్యవసాయ పరిశోధనా స్థానం, విజయనగరం - 535 001. ఫోన్ నెం. : 08922- 225983**